క్లుప్తంగా

8న విద్యా సంస్థల బంద్

టెక్కలి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల ఎనిమిదో తేదీన చేపట్టనున్న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు కోరారు. అలాగే కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కె.మధుసూదన్‌రావు, దుర్గారావు, అవినాష్ పాల్గొన్నారు.

భీమాలయాన్ని సందర్శించిన మంత్రి సతీమణి



పూజలు చేస్తున్న మంత్రి సతీమణి శ్రీదేవి

కాశీబుగ్గ: ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లోని మహేంద్రగిరి పర్వతాలను రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి, అనుచరులు బుధవారం అధిరోహించారు. ఈ సందర్భంగా మహేంద్రగిరి పర్వతంపై ఉన్నటువంటి భీమాలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. కుమారులు అర్నవ్ వర్మ, ఆరవ్ వర్మలతో పాటు, కోఆప్షన్ సభ్యుడు గౌరీత్యాడి, సిద్దార్థ త్యాడి, గౌతముడు ఉన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేసి..



దమయంతికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ దివాకర్

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని ఒకటి, రెండు వార్డు సచివాలయాల పరిధిలో నివాసముంటున్న వంద్రంగి సుగుణ, నెయ్యిల దమయంతిలు అనారోగ్యంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స తీసుకుంటున్నారు. ఈ నెల వారికి మంజూరైన పింఛన్ స్థానికంగా తీసుకోవడానికి కుదరలేదు. వార్డు వలంటీర్ కొణతాల దివాకర్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్లు అందజేశారు.

పీహెచ్‌సీ సందర్శన



ఆరోగ్య కార్యక్రమాలను అడిగి తెలుసుకుంటున్న ప్రసాదరావు

కోటబొమ్మాళి: నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.ప్రసాదరావు బుధవారం సందర్శించారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ లేబొరేటరీ, ప్రసూతి గదులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్లకు సంబంధించి ఇతర సామగ్రి అవసరమైవున్నందున జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పీహెచ్‌సీలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల తీరుతెన్నును వైద్యులు సురేష్, సతీష్‌లను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్, ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవంలో ఎమ్మెల్సీ ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురం: పట్టణంలోని లాలాపేట వద్ద హజ్రత్ సయ్యద్ యూసఫ్ షా తకియా దర్గాలో నిర్వహించిన ఉరుసు(చందనోత్సవం) ఉత్సవంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం పాల్గొన్నారు. వక్ఫ్‌బోర్డు అధికారులు సాదిక్, రియాజ్‌ల ఆధ్వర్యంలో సయ్యద్‌యూసఫ్ షా తకియా దర్గాలో చందనోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక సంతోష్, పరపటి కోటి, దర్గా అధ్యక్షుడు అబ్దుల్లా, కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి సర్ఫ్‌రాజ్, ముస్లిం పెద్దలు జోహర్‌ఖాన్, అలీమ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్‌ఏఎస్ సర్వే

కంచిలి: ఈ నెల మూడో తేదీ నుంచి చేపట్టనున్న నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే(ఎన్‌ఏఎస్)ను పకడ్బందీగా చేపట్టాలని ఎంఈవో–1 ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం స్కూల్ కాంప్లెక్స్‌ల చైర్మన్‌లు, హెచ్‌ఎంలు, సీఆర్‌ఎంటీ, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లతో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. 21 పాఠశాలల్లో నిర్వహించనున్న సర్వేలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సీఆర్‌ఎంటీలు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కలిపి 50 మంది పాల్గొంటారన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం బి. గిరి తదితరులు



సోంపేట: శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిమ్మన దాస్



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు పాఠశాలలో అమరజీవికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిస్వార్థ త్యాగధనుడు పొట్టి శ్రీరాములు

- ఎమ్మెల్సీ నర్తు రామారావు
- అమరజీవికి ఘనంగా నివాళులు

కవిటి:

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన నిస్వార్థ త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లండారపుట్టుగ గ్రామ సచివాలయంలో అవతరణ దినోత్సవ వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్సీ రామారావు, కవిటి ఎంపీపీ కడియాల పద్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగాలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.మన్మథరావు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, జగద్గురు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే కవిటి కల్యాణి పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించగా.. ప్రిన్సిపాల్ మార్పు బిందుమాధ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు ఆంధ్రప్రదేశ్ మ్యాప్ ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు.



కవిటి: శ్రీరాముములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

ప్రాణత్యాగం వెలకట్టలేనిది

ఇచ్ఛాపురం రూరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వెలకట్టలేనిదని, ఆయన ఆంధ్రుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కొత్తపల్లి సుహాస్‌చంద్ ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యన్నారాయణ, సీనియర్ సహాయకులు కె.రామారావు, వీఆర్వో ఉప్పాడ రాజారెడ్డి, సర్పంచ్ చల్లా కృష్ణారెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, చిరంజీవి, శ్రీధర్, జగదీష్, నీలాద్రి పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

సోంపేట: పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, జేఈ రమేష్, ఈవోపీఆర్డీ వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



కవిటి: ఆంధ్రప్రదేశ్ మ్యాప్ ఆకారంలో విద్యార్థులు

ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

కంచిలి: మండలంలోని ఎక్కల ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. గిరి ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కామేశ్‌రెడ్డి, జీవిత బెహరా, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు

- మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆయన జీవితం ప్రజల కోసం వెచ్చించారన్నారు. అటువంటి మహానుభావుడు విగ్రహం ఏర్పాటు చేయడం.. దాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 31వవార్డు సీతారామనగర్‌లో వార్డు కౌన్సిలర్ జోగి సతీష్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి బుధవారం ఆవిష్కరించారు. అలాగే కొత్తగా నిర్మించిన మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సనపల సింహాచలం, సవర సోమేష్, బల్ల శ్రీనివాస్, బమ్మిడి సంతోష్, పోతనపల్లి హరిప్రసాద్, రోణంకి శ్రీనివాసరావు, శిష్టు గోపి పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

పంట కోత ప్రయోగం కీలకం

ఇచ్ఛాపురం రూరల్: పంటల బీమా, రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణంకాలకు పంట కోత ప్రయోగాలు ఎంతో కీలకమని వ్యవసాయ సంచాలకులు కె.శ్రీధర్ అన్నారు. తేలుకుంచి, లొద్దపుట్టి ఆర్బీకే, వ్యవసాయ క్షేత్రంలో వరి పంటకోత ప్రయోగాలపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటకోత ప్రయోగాలకు క్షేత్ర ఎంపిక, ప్రయోగం చేసే పద్ధతి, మొత్తం విధానాన్ని ఎప్పటికప్పుడు యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ ఉపసంచాలకులు భవానీశంకర్, జగన్మోహనరావు, ఏఈవో సంగారు పాపారావు, వ్యవసాయ సహాయకులు వి.ప్రవీణ్‌కుమార్, ఎస్.మల్లేశ్వరరావు, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, కొంతాల కణకరాజు, బాలరాజు, మేరుగు సూర్యనారాయణ ఉన్నారు.



లొద్దపుట్టిలో పంటకోత ప్రయోగంపై అవగాహన కల్పిస్తున్న సంచాలకులు శ్రీధర్

సాధికార యాత్రను విజయవంతం చేయాలి

మందస: సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ నెల ఐదో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కాశీబుగ్గలోని వైఎస్సార్ స్క్వేర్ వద్ద నిర్వహించే సామాజిక సాధికార యాత్రపై కొండలోగాం, బొగాబంద, నారాయణపురం, మందస తదితర ప్రాంతాల్లో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. బస్సు యాత్ర ఆవశ్యకతను వివరించారు. మూడో తేదీన జరగాల్సిన కార్యక్రమం అనివార్య కారణాలతో ఐదో తేదీకి వాయిదా పడిందన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కొండలోగాం ఎంపీటీసీ సభ్యురాలు సవర ఢిల్లేశ్వరి, క్లస్టర్ ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్, సవర డొంబురు సచివాలయం కన్వీనర్ సవర సందేశు, పార్టీ నాయకులు సవర బాలకృష్ణ, సవర ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యురాలు ఢిల్లేశ్వరి

సంపద కేంద్రాల నిర్మాణం వేగవంతం

కవిటి: మండలంలోని అన్ని పంచాయతీల్లో చెత్తతో సంపద కేంద్రాల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ వనరులకేంద్రం రిసోర్స్ పర్సన్ పి.ఆనందరావు అన్నారు. ఆర్.బెలగాం, లండారపుట్టుగ, జగతి, నెలవంక, శిలగాం, బెజ్జిపుట్టుగ తదితర పంచాయతీల్లో నిర్మిస్తున్న సంపద కేంద్రాల పనితీరును బుధవారం పరిశీలించారు. అన్ని పంచాయతీల్లో నిర్మాణాలు శతశాతం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డీలదేనని అన్నారు. నగదురహిత లావాదేవీలు, జగనన్న సర్వేక్షన్ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో ఆయా పంచాయతీల ప్రగతి నివేదికలపై సమీక్షించారు. ఈవోపీఆర్ఆర్డీ శివాజీపాణిగ్రాహి పాల్గొన్నారు.

గౌతు, అచ్చెన్నల పాపమే రైతులకు శాపం

వజ్రపుకొత్తూరు: టెక్కలి, నరసన్నపేటల్లో అక్రమ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపట్టి పలాస వంశధార ఆయకట్టు ప్రాంత రైతులకు సాగునీరు అందకుండా చేసిన పాపం గౌతు, అచ్చెన్నలదేనని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. పూండిలో పార్టీ నేతలతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2014–19 సంవత్సరాల కాలంలో టీడీపీ అధికారంలో ఉండగా అక్రమ లిఫ్ట్ ఇరిగేషన్‌లు కడుతుంటే అప్పటి పలాస ఎమ్మెల్యే శివాజీ ఏం చేశారని ప్రశ్నించారు. యార్లగడ్డ శిరీష నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజుపై నోరు పారేసుకుంటే గ్రామాల్లో తిరగనీయకుండా చేస్తామని హెచ్చరించారు. ఆమె రైతుల పక్షాన మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీరు పేరుతో రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. కింజరాపు అచ్చెన్నాయుడు సుమారు 25 వేల ఎకరాల అదనపు ఆయకట్టును సృష్టించి ఎల్ఐలు నిర్మించి పలాస, వజ్రపుకొత్తూరు మండలాల రైతులకు సాగు నీరు అందకుండా చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వంలో టెక్కలి మధనగోపాల సాగరం రిజర్వాయర్ నుంచి కణితివూరు వరకు కాలువపై షట్టర్లు పూర్తిగా పాడైయ్యాయని, కాలువలను ఆధునీకరించ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీదిరి హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. దశాబ్దాలపాటు పాలన సాగించిన సీతాత లచ్చన్న, తండ్రి శివాజీలు ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని శిరీషాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి అప్పలరాజును ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబుకు వైద్యం కోసం కోర్టు 4 వారాలు మధ్యంతర బెయిల్ ఇస్తే టీడీపీ నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సైనూరు సర్పంచ్ అట్టాడ గోపి, పాత టెక్కలి సర్పంచ్ తుంగాన సుశీల, ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీను, గ్రామాధ్యక్షుడు దాసరి దాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లి జోగారావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, కర్ని లోకనాథం, జల్లు శశిభూషణరావు ఉన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సంక్షేమ సారథికి మద్దతివ్వండి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- చిట్టివలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కోటబొమ్మాళి: ప్రజల సంక్షేమానికి నిరంతరం కష్టపడుతున్న సంక్షేమసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. చిట్టివలస సచివాలయం పరిధిలోని చవితిపేట, భగీరధిపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు చేకూరిన లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వానికి..ప్రస్తుత ప్రభుత్వానికి పాలనలో ఉన్న తేడాను గమనించాలని విజ్ఞప్తి చేశారు. గత టీడీప సర్కార్ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకు సంక్షేమ పథకాలు ఆ పార్టీ వారికే అందించేవారని.. అయితే ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమాన్ని చేరువ చేస్తున్నామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, దువ్వాడ హైందవి, సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, వాన అసిరినాయుడు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దన రావు, మెండ నర్సింగరావు, గూట్ల లక్ష్మణరావు, వాన ఆదినారాయణ, సనపల కృష్ణమూర్తి, గురువెల్లి గోవిందరావు, చింతు శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యులు వాన అప్పారావు, బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, పి.సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, నాయకుడు సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్ ఉన్నారు.



చవితిపేటలో సంక్షేమాన్ని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

యువజన సంఘ అధ్యక్షుడిగా పులారి



దుర్యోధన

కాశీబుగ్గ: జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా యువజన అధ్యక్షుడిగా పులారి దుర్యోధన నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పిట్టా చంద్రపతిరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కవిటి మండలం గుసిరిపుట్టుగ స్వగ్రామం కాగా ప్రస్తుతం పలాసలో నివాసం ఉంటున్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన మంత్రి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పలాస నుంచి కాశీబుగ్గ వరకు ఉన్నటువంటి కిలోమీటరు డబుల్ లైన్ బీటీ రోడ్డు పనులను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం పరిశీలించారు. నాయకులు, అధికారులతో రోడ్డు వెంబడి నడిచి రోడ్డు పనులపై చర్చించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ మొదలవలస మన్మథరావు, పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్, సచివాలయల కన్వీనర్ బడల బళ్లయ్యనాయుడు, అధికార ప్రతినిధి శిష్టు గోపి, జేసీఐ చైర్మన్ బళ్ల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, మార్పు యుగంధర్, ఏఈ అవినాష్ ఉన్నారు.



కేటీరోడ్డును పరిశీలిస్తున్న మంత్రి అప్పలరాజు

సంక్షిప్తంగా...

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత

మందస: గ్రామ వలంటీర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు నూతనంగా నియమితులైన గ్రామ వలంటీర్లకు బుధవారం నియామకపు పత్రాలను అందజేశారు. హన్నాళి, కుంటికోట, జిల్లుండ, సిరిపురం, తాళ్లగురంటి, నారాయణపురం, మందస పంచాయతీలకు చెందిన వలంటీర్లు నియాయకపు ఉత్తర్వులు అందుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిస్టు బాపూజీ, త్రినాథ్‌చౌదరి ఉన్నారు.

ప్రతి కుటుంబానికి వంద పని దినాలు

సోంపేట: ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి వంద పని దినాలు కల్పించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీవో ప్రమీల పాల్గొన్నారు.

7న వాహనాల వేలం

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకర్, జీపును ఈ నెల ఏడో తేదీన బహిరంగా వేలం వేయనున్నట్టు ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించే వేలంలో రూ. రెండు వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కోరారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కంచిలి: అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చెప్పారు. జె.బైరిపురం పంచాయతీ పరిధి ఘాటీముకుందాపురం గ్రామ శ్మశాన వాటికకు వెళ్లేందుకు గడప గడపకు నిధులు రూ. 5 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. స్థానిక పార్టీ నాయకులు ఇండుగు సీతారాం, గన్ని వైకుంఠరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, నౌపడ మురళి, వీవోఏ రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కంచిలి: ప్రకృతి వ్యవసాయంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ విధానం మండల యాంకర్ టి.శివానందం అన్నారు. గోకర్ణపురంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై బుధవారం ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఐసీఆర్‌పీ కామరాజు, చిట్టిబాబు, తేజేశ్వరి, శిరీష, రేవతి, ఢిల్లీశ్వరి, ఎఫ్‌ఎస్ సుహాసిని పాల్గొన్నారు.

నీలాద్రికి ఘనంగా నివాళి

వజ్రపుకొత్తూరు రూరల్: చివనంక గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా, వైఎస్సార్‌సీపీ నాయకుడుగా, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడుగా అడ్ల నీలాద్రి అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు అన్నారు. ఇటీవల మరణించిన నీలాద్రి సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు ఢిల్లీ రావు, పోలయ్య ఉన్నారు.

తక్షణ సాయం అందజేత

టెక్కలి: స్థానిక కోదండరామవీధికి చెందిన కొమ్ము లక్ష్మణరావు ఇటీవల మరణించారు. ఈయన వైఎస్సార్ బీమా పాలసీదారు. దీంతో నామినీగా ఉన్న అతని భార్య జ్యోతికి తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని సర్పంచ్ గొండేల సుజాత ద్వారా జ్యోతికి బుధవారం అందజేశారు.

పొలాల పరిశీలన

సోంపేట: వర్షాలు అనుకూలించక వరిపొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులను అదుకునేలా చూడాలని జీడిపుట్టుగ, కుమ్మరిపాడు తదితర గ్రామాల రైతులు వ్యవసాయాధికారులను కోరారు. జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్, జిల్లా వ్యవసాయ కార్యాలయ సహాయ వ్యవసాయ సంచాలకులు టి.భవానీశంకర్ పలు గ్రామాల్లో బుధ వారం పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. నెల రోజులుగా వర్షాల్లేక వరి పొలాలు ఎండి పోయావని అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. జీడిపుట్టుగ, కుమ్మరిపాడుల్లో ఎండిన వరి పొలా లను వ్యవసాయాధికారులు పరిశీలించారు. సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి ఉన్నారు.

మహిళా రైతు సంఘాలకు పరదాలు అందజేత

నందిగాం: లఖిదాసుపురం గ్రామానికి చెందిన మహిళా రైతు సంఘ సభ్యులకు పరదాలను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అందజేశారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు బొంగి మోహనరావు, ఏపీఎం నీలవేణి పాల్గొన్నారు.